
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ టౌన్,అక్టోబర్5,ప్రభాతవార్త:**స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండరని మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్నితాత్కాలికంగావాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగాప్రజావాణికార్యక్రమాన్ని తాత్కాలికముగావాయిదా వేయడం జరిగిందని, కేవలం హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమేప్రజావాణి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇట్టివిషయాన్ని ప్రజలు సహకరించా లన్నారు.

## స్నేహితురాలికి జాగృతి కవిత పరామర్శ



**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
ఆడబిడ్డకు భర్తను కోల్పోవడానికి మించిన కష్టం ఇంకొకటి ఉండదని..అమె కష్టం నుంచి బయట పడాలని బాధిత కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని వేడుకున్నట్లు ఎమ్మెల్సీ, జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో తన చిన్నాటి స్నేహితురాలు వెంకటలక్ష్మి భర్త మల్లారెడ్డి మరణించడంతో ఆదివారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జాగృతి ప్రతినిధులు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ కె.హైమావతి



**బెజ్జంకి,అక్టోబర్5,ప్రభాతవార్త:** బెజ్జంకి మండలం తోటపల్లి శివారులోని రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి శిబిరాన్ని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.హైమావతి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ పరిశీలించి తనిఖీ రిజిస్టర్లో సంతకం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయాలని తనిఖీ ప్రక్రియను వీడియో తీయాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శిబిరం గ్రామం నుంచి రాజీవ్ రహదారి కలిసే క్రమంలో ఉండడం వలన ట్రాఫిక్, ప్రమాదాలు జరిగే అస్కారం ఉన్నందున పక్కకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**పిహెచ్సిని సందర్శించిన :** కలెక్టర్మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.స్టాఫ్నర్సు పద్మ తప్ప ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ వీక్ ఆఫ్ ఇతరత్ర సిబ్బంది సైతం సెలవులో ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేశారు. 24/7 ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వైద్యం అందించడానికి సిబ్బందిని విధుల్లో ఉంచాలని డిఎంఅండ్హెచ్ఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పార్టీ కోసం పనిచేసే వారికే టికెట్లు
### -మాజీ మంత్రి చంద్రశేఖర్



**ఝురాసంగం, అక్టోబరు 5, ప్రభాతవార్త:** పార్టీ కోసం పని చేసిన వారికే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రమైన ఝురాసంగంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్న నాయకులు, కార్యకర్తలు తమ పేర్లను మండల కమిటి అధ్యక్షులకు పంపాలని సూచించారు. గెలిచే అభ్యర్థులే పోటీ చేసేందుకు ముందుకురావాలన్నారు.కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటి చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, మాజీ ఎంపిటిసి సభ్యులు శంకర్ పాటిల్, నాయకులు మారుతిరావు, శకుంతలమ్మ,మాజీ సర్పంచ్లు సంగ్రామ్పాటిల్,ఆలయకమిటి మాజీ చైర్మన్ మల్లన్నపాటిల్ పాల్గొన్నారు.

## నగదు రహిత వైద్యవిధానాన్ని వెంటనే అమలు పరచాలి



**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 5,ప్రభాతవార్త :**
నగదు రహిత వైద్య విధానాన్ని వెంటనే అమలు చేయాలని పెండింగ్లో ఉన్న డిఆర్లను విడుదల చేసి పిఆర్సిని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సిద్దిపేట, చిన్నకోడూరు, నంగునూర్,కొండపాక మండల యూనిట్ల సర్వసభ్య సమావేశం, సంఘం మండల యూనిట్ల త్రైవార్షిక ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఎన్నికలను ప్రధాన కార్యదర్శి ఆర్.రాజిరెడ్డి నిర్వహించారు. జి.మహంకాళి, ఏ.రాములు ఏ.భూంరెడ్డి,వి.గాల్రెడ్డిలు వరుసగా ఆయా మండల యూనిట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సమావేశంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగాలు పాల్గొన్నారు.

## గజ్వేల్లో యువజన మిత్రుల అలయ్ బలయ్

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** యువజన మిత్రుల అలయ్ బలయ్ కార్యక్రమాన్ని గజ్వేల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు వర్గల్, జగదేవ్పూర్, మర్కుక్, రాయపోల్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన యువజన నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ యువత విద్య, వ్యాపార, రాజకీయ, సేవా రంగాలలో రాణించి తమదైన ముద్ర వేయాలన్నారు. రాబోవు కాలం యువతదేనని, పార్టీలకు అతీతంగా యువతను ప్రోత్సహించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలో అలయ్ బలయ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని, ప్రతి యేటా పార్టీలకతీతంగా అన్ని వర్గాల యువతను భాగస్వాములను చేస్తూ మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం పిహెచ్డి పూర్తిచేసి డాక్టరేట్ను పొందిన దేశబోయిన నర్సింలు, గంగాల నరేష్, ఎక్సైజ్ ఎస్ఐగా ఉద్యోగం పొందిన సలీంలను ఆత్మీయ యువజన మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో కొనసాగుతున్న యువజన మిత్రులు పాల్గొన్నారు.

## స్వర్గీయ గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేనివి

**సిద్దిపేట రూరల్, అక్టోబర్5, ప్రభాతవార్త** :పేదల మనిషి స్వర్గీయ గడ్డం కాకా వెంకటస్వామి అని ఆయన నిరుపేదలకు చేసిన సేవలు మరువలేనివని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా ఆదివారం రాష్ట్ర కార్మికశాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్వెంకటస్వామి, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్గౌడ్, క్రీడలశాఖమంత్రి శ్రీహరి, టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్కుమార్గౌడ్తో కలిసి హైదారాబాద్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారువెంకటస్వామి ట్రస్టు ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, కలీం, పయ్యావుల ఎల్లం, పూజల గోపికృష్ణ, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, మీసం మహేందర్యాదవ్, ఎల్ల శ్రీనివాస్రెడ్డి, అజ్మాత్, ప్రవీణ్, రజిని పాల్గొన్నారు.

# ఏడుపాయల వద్ద గుత్తేదారులదే రాజ్యం

**- డబ్బుల కోసం మహిళ భక్తుల పట్ల ఆసభ్య ప్రవర్తన**
**-చోద్యం చూస్తున్న ఆలయం సిబ్బంది**
**-గుత్తేదారునిపై చర్యలు తీసుకుంటు,-ఇవ్వాలంటూ బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేందర్ డిమాండ్**



**కౌడిపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**:రాష్ట్రంలోనే అత్యాంత్యవిఖ్యాతకల్గిభక్తుల పాలిట కొంగు బంగారంగా కొలువైన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగుసాన్పల్లి గ్రామంలో వెలసిన ఏడుపాయల వనదుర్గా ఆలయంలో గుత్తేదారులదే రాజ్యంగా వ్యవహరిస్తు, భక్తుల వద్ద అందిన కాడిగి కాసులు దండుకుంటున్నారని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఖాజిపేట రాజేందర్ ఆది వారం నాడు ఒక ప్రకటనలో తన ఆవేదనను వెలబుచ్చినారు. గత శనివారం నాడు తన ఎదురైన చెడు అనుభవాని జీర్ణించుకోలే అక్కడ జరుగుతున్న అవినీతి భాగోతాని పత్రికాముకంగా వ్యక్తపర్చినారు. గత 10 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా దేవి శరన్నవ రాత్రోత్సవాలను ఘనంగా జరుపుకోని, దేవి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి మంజీరా తీరా ప్రాంతంలో వెలసిన వనదుర్గా దేవి ఆలయంకు వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉన్న విషయం అందరికి తెలిసిందే. కాగా శని వారం అనగా 4 వ తేదీనకౌడిపల్లి మండలం వెల్మకన్నె గ్రామస్తులతో పాటు రాజేందర్ దేవి విగ్రహాన్నిమంజీరా నది తీరంలో నిమజ్జనం చేసిన పిదప ఆలయం వద్ద బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ తన కుటుంబ సభ్యులతో కలిసిరూ.50ల టికెట్ తీసుకోనిఅమ్మవారికి ఒడి బియ్యం సమర్పించినట్లు ఆయన తెలిపారు. కాగా ఒడి బియ్యం గుత్తేదారుడు జీవన్ రెడ్డి ఒడి బియ్యం, జాకీట్ఫీసు, చీరలతో పాటు అదనంగా రూ.100 చెల్లించాలని డిమాండ్ చేయడమే కాక తన కుటుంబీకులపై ఆసభ్య పదజాలంతో దురుసుగా ప్రవర్తించినట్లు ఆయన ఆరోపించినారు. ఒడి బియ్యంకు టికేట్ తీసుకున్న తర్వాత అదనంగా రూ. 100 ఎందుకు చెల్లించాలని బాధితుడైన రాజేందర్ ప్రశ్నిస్తే నువ్వ ఏవడవు, నీ ఇష్టం వచ్చన చోట చెప్పుకో, ఎమ్మెల్యే, ఎంపి ఏవరికైనా చెప్పుకో నాకు భయం లేదని తనను తోసివేసినట్లు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఇదాంత వీడియో కవరేజీ చేసే మా బంధువులపై జీవన్రెడ్డి బృందం సభ్యులు విరుచుకుపడి ఇష్టం వచ్చినట్లు తీట్ల పురాణం అందుకున్నారని అన్నారు. ఇదే విషయంపై అక్కడ ఉన్న ఆలయ సిబ్బందికి సమాచారం అందించిన వారుసైతం నిమ్మకు నీరేత్తినట్లు చోద్యం చూస్తున్నరే తప్ప అపకపోవడం విడ్డూరంగా ఉందని బాధితుడు అనుమానం తెలిపారు. ఒడి బియ్యం సమర్పించే చోట ఆలయ అర్చకులనే ఏర్పాటు చేసినట్లైతే ఒడి బియ్యం సమర్పించిన మహిళ భక్తులకు బ్రహ్మణుల ఆశీర్వాదంతో పాటు అమ్మవారి ఆశీర్వచన బియ్యం దొరుకుతాయని తన అభిప్రాయాని తెలిపారు. గ్రూపు 'ఎ' గ్రేడు కల్గిన వనదుర్గా వద్ద నిత్యం ఈవో విధులు నిర్వర్తించాల్సి ఉండగా ఈవో సైతం విధుల పట్ల నిర్లక్ష్యంగాఉంటున్నట్లు అనుమానాలకు తావ్విస్తుందని బాధితుడు తెలిపారు. ఇదే విషయాన్ని సోషయల్ మీడియాలో బిజెపి నాయకులు వైరల్ చేస్తు హాట్ టాఫిక్గా మారి కౌడిపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఒడి బియ్యం గుత్తేదారుని తొలగించి,శాఖపరమైన చర్యలు తీసుకుంటు భక్తులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. లేని పక్షంలో కౌడిపల్లి మండల బిజెపి ఆధ్వర్యంలో తాను ఆందోళన చేపడుతానని ఆయన తెలిపారు. కార్యక్రమంలోఈయనతోపాటుమండల పార్టీ అధ్యక్షులురాఖేష్, ఆశోక్, సంధ్యగలక్రిష్ణ పాల్గొన్నారు.

**అధికారుల నిర్లక్ష్యాన్లికి నిదర్శనం...**

**పాపన్నపేట,అక్టోబర్5, ప్రభాతవార్త :**వరద బీభత్సం సృష్టించడంతో ఏడుపాయల ఆలయానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఆలయ మంటపానికి ఉన్న గ్రిల్స్ వరద ఉధృతికి పూర్తిగా ధ్వంసం కావడంతో అస్తవ్యస్థంగా మారింది. ఆలయ అధికారులు సరైన సమయం లో స్పందించి గ్రిల్స్ తొలగించి ఉంటే ఆలయానికి తీవ్ర నష్టం జరగకుండా ఉండేదని పలువురు భక్తులు వాపోతున్నారు. వాతావరణ శాఖ అధికారులు, నీటి పారుదలశాఖఅధికారులు భారీవర్షాలు సంభవిస్తాయని. దీంతో సింగూరు ప్రాజెక్టు నుంచి నీరు పెద్ద ఎత్తున నిజాం సాగర్ ప్రాజెక్టు కు విడుదల చేస్తామని ముందస్తు సూచనలు చేసినప్పటికీ ఆలయ అధికారుల నిరక్ష్యమ్లా, అలసత్యమో కానీ ఆలయ మంటపానికితొలగించాల్సినగ్రిల్స్ తొలగించక పోవడంతో వరదఉధృతితో గ్రిల్స్ విరిగి పోయి కొట్టుకు పోయాయి. దీంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది. ప్రతిఏటా వర్షా కాలం సంభవించిన వెంటనే ఆలయానికి వరద తాకిడి ఏర్పడుతుందని తలంచి. గతనాలుగుఏళ్ళ క్రితం ఆలయ మంటపానికి వరదల నుండి నష్టం వాటిల్లకుండా గ్రిల్స్ దెబ్బతినకుండా ఉండేందుకు. అప్పటి ఆలయ ఇఓ సార శ్రీనివాస్,పాలక మండలి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లు గ్రిల్స్ అవసరాన్ని బట్టి విప్పి భద్రపరిచి మళ్ళీ ఏర్పాటు చేసే విధంగా గ్రిల్స్కు పట్టాలను, నట్బోల్టు ఏర్పాటు చేశారు. అయితే ఆలయ అధికారుల నిరక్ష్యం మూలంగానే ఆలయ మంటప గ్రిల్స్ వరద తాకిడికి ధ్వంసం అయ్యాయని పలువురు భక్తులు అధికారుల పై విమర్శలు చేస్తున్నారు. ఏది ఏమైనా ఆలయ అభివృద్ధికి పాటు పడాల్సిన అధికారులు నిరక్ష్యం మూలంగా లక్షల సొత్తు వృధా అయ్యిందనీ భక్తులు వాపోతున్నారు.

# హత్యాయత్నం, అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**గజ్వేల్, అక్టోబరు 5 (ప్రభాతవార్త):**దేవి మహిపాల్పై దాడిచేసిన వారిపై హత్యాయత్నం మరియు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పోలీస్ అధికారులను ఆదేశించారు. గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవి మహిపాల్ను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ దసరా రోజున మాల సామాజికవర్గానికి చెందిన వ్యక్తి దేవి మహిపాల్ తనకు ఉన్న గొర్రెలను మేపుతుండగా పక్క భూమిగల వ్యక్తులు ముదిరాజ్ కులానికి చెందిన బచ్చలి ఎల్లయ్య, బచ్చలి మల్లయ్య, బచ్చలి మహేశ్లు వచ్చి అకారణంగా దాడిచేస్తే ఒకే ఒక దెబ్బకు గొర్రె తల పగిలి ప్రాణం పోయిందని, అదే దెబ్బ దేవి మహిపాల్పై పడితే గొర్రెలా మహిపాల్ పరిస్థితి ఉండేదని అన్నారు. గొర్రెను చంపిన తర్వాత మహిపాల్ను అందుకొని కులం పేరుతో తిట్టుకుంటూ విపరీతంగా కొట్టి ప్రాణం తీసే ప్రయత్నం చేశారని బాధితులు చెప్పిన మాటల ద్వారా తెలిసిందన్నారు. భూమి విషయంలో ఇరువురి మధ్య తగాదాలుంటే ఎంజాయ్మెంట్ సర్వే ద్వారా పరిష్కారాన్ని పొందవచ్చన్నారు. భూ సమస్య పరిష్కారానికి చట్టాలు ఉన్నాయని, న్యాయ స్థానాలు ఉన్నాయని, వాటిని ఆశ్రయించి న్యాయం పొందాలి కానీ భౌతిక దాడులు పరిష్కారం కాదని హితవు పలికారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల పనితీరు బాగాలేదని, వెంటనే డిసిహెచ్ సందర్శించి సమయపాలన పాటించని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకొని రోగులకు వైద్యులు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్, మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, దళిత సంఘాల రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, దళిత ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు పంబాల సత్యనారాయణ, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, బిక్షపతి, ఐలయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్,బిఆర్ఎస్లకు ఓటు అడిగే నైతికహక్కు లేదు

### రాబోయే ఎన్నికల్లో జడ్పీ పీఠం కైవసం
### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు



**జోగిపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పూర్తిగా దోచుకుంటే, కాంగ్రెస్పార్టీ మోసం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు ఆరోపించారు. ఆదివారంనాడు అందోలు శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్హాలులో బిజెపి ఆధ్వర్యంలో అలాయ్-బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విపరీతమైన వరదలువచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతే కనీసం పంటనష్టంపై కనీసం ఇప్పటివరకు నివేదకి తయారుచేసిన పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం పోలేదని విమర్శించారు. రాష్ట్రంలోకాంగ్రెస్ప్రభుత్వం తీరు పేరుగొప్ప -ఊరుదిబ్బ అన్న చందంగా తయారైందన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. బిసి సంక్షేమం పట్టని కాంగ్రెస్ బిసి రిజర్వేషన్ల పేరిట రాజకీయం చేస్తుందన్నారు. రాష్ట్ర క్యాబినెట్లోన్ల ఎంత మంది బిసి మంది మంత్రులున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని, అదే బిజెపి ప్రభుత్వంలోని కేంద్రంలో 25మంది బిసి మంది మంత్రులున్నారి తెలలిపారు. గత ప్రభుత్వం హయాంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితిని తీసుకువస్తే, దానిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ వస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్కుగానీ, బిఆర్ఎస్కు గానీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు. కేవలం బిజెపి ద్వారా మాత్రమే గ్రామాల్లో అభివృద్ధిసాధ్యమని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు మాజీ పార్లమెంటు సభ్యులు బి.బి.పాటిల్ మాట్లాడుతూ రోజురోజుకీ బిజెపికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని, ఈ పరిస్థితుల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తాచాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకోసమే బూత్స్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్లు రెండింటికీ వ్యతిరేక పవనాలున్నాయని, ప్రజలు బిజెపివైపు చూస్తున్నారని అన్నారు. అందుకని జిల్లా పరిషత్ చైర్మెన్ స్థానాన్ని కైవసం చేసుకొని తమ సత్తా చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు ప్రభాకర్గౌడ్, అనంతరావు కులకర్ణి, పల్వట్ల జగదీశ్వర్ పాల్గొన్నారు.

## జడ్పిటిసి స్థానంలో తండ్రి కొడుకులు పోటీకి సై..



**నారాయణఖేడ్/మనూర్, అక్టోబర్, 5ప్రభాతవార్తః**
నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూరు మండలము జడ్పిటిసి ఎస్సీ రిజర్వేషన్ కావడంతో మనూర్ మండలవరిధిలోనిశెలిగిరాగ్రామానికి చెందినరిటైర్డ్ ఏఎస్డబ్ల్యూఉద్యోగి మేట దేవదానం అతని కుమారుడు న్యాయ వాది నాథన్ డానీ ఇద్దరు తండ్రి కొడుకులు కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పిటిసి పోటీ సై అంటున్నారు. స్థానిక ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆశీస్సులతోకాంగ్రెస్పార్టీతరఫున జడ్పీటీసీ బరిలో దిగనున్నారని వారి అనుచరుల వర్గం ద్వారా తెలిసింది. నాథన్ డానీ ఓ ప్రక్క సామాజిక సేవకుడిగా, న్యాయవాదిగా ఉంటూ వివిధ కార్యక్రమంలో పాల్గొంటూ సమాజ సేవలో పాలుపంచుకుంటూ ముందుకు సాగడమే కాక వారి కుటుంబము చాలా కాలం నుండి శేలిగిర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉంటూ వారి వంతు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ వస్తున్నామని అందుకోసం జడ్పిటిసి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ తరఫున పోటీ చేసేందుకు ఇద్దరు పెద్ద నాయకులు ఎంపీ ఎమ్మెల్యే కలిసి వారి లో ఒకరికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్టుగా సమాచారం. వారు పోటీచేస్తున్న మనూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ముఖ్యకాంగ్రెస్ నాయకులు పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి లు, సర్పంచ్లు,మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు యువత అందరూ తమలో ఒకరికి అవకాశం కల్పించి ప్రజాసేవ చేయడానికి ఆశీర్వదించగలరని ఆశిస్తున్నారు.

# దేశ శ్రేయస్సేలక్ష్యంగా ఆర్ఎస్ఎస్ కృషి

### మెదక్ ఎంపి రఘునందన్రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**దేశ శ్రేయస్సే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పని చేస్తుందని మెదక్ ఎంపి రఘునందన్రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని హైస్కూల్ మైదానంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పదసంచాలన్ కార్యక్రమంలోపాల్గొనిఆయన మాట్లాడారు.వందయేండ్లుగా ఆర్ఎస్ఎస్ దేశ అభ్యున్నతికిపని చేస్తూ ప్రజల కష్టసుఖాలలో పాల్గొంటుందన్నారు. దేశసేవకు అంకితం అవుతూనేభావిభారతపౌరులనుఅందిస్తున్నరాష్ట్రీయ స్వయంసేవక్సంఘ్కృషి మరువ లేనిదన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, బిజెపి నాయకులు బాసం వెంకట్, సంతోష్, గోనె మార్కండేయులు, గుండ్ల జన్ధారన్ పాల్గొన్నారు.

**100 సంవత్సరాల ఉత్సవవేడుకలల్లో పురవిధుల్లో భారీ పద సంచలాన్(ర్యాలీ)**

**జిన్నారం,అక్టోబర్ 5, ప్రభాత వార్త,**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్స్థాపించి 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా పదా సంచలన్ (పెరడ్) స్వయం సేవకులు జిన్నారం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శత జయంతి ఉత్సవాలను నిర్వహించారు.జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్, మండల హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పాల్గొని జిన్నారంలోనీ పురవీధులకుండా జైశ్రీరామ్,హిందూ ధర్మాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఈ ర్యాలీని (పెరేడ్ ) నిర్వహించడం జరిగిందని హిందూ ధర్మం కోసం ఈ సంఘం అహర్నిశలు కృషి చేస్తుందని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోహిందూ జాగరణ సమితి అధ్యక్షుడు ఆనంద్ చారి, ప్రత్యేక ఆహ్వానితులు కరుణాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టెంట్ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు బ్రహ్మేందర్, సంగ్ ప్రముకులు గంగు భాస్కర్, వినోద్ రెడ్డి,మధు,శ్రీకాంత్, సత్యం, విజయ్, మహేష్ గౌడ్, నాగభూషణం,వినోద్ భారీగా యువకులు పాల్గొన్నారు.

# మెట్రో రైల్ ప్లానింగ్‌లో సామాన్యుడు ఎక్కడ ?

**చిక్కడపల్లి అక్టోబరు 5 ప్రభాతవార్త:** హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో "మెట్రో రైల్ నష్టాలకు కారణమెవరు ? భవిష్యత్ సవాళ్లు ఏమిటి ? అనే అంశంపై ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఐలమ్మ ఆర్ట్ గేలరీలో చర్చా గోష్టి జరిగింది. హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణ నుండి ఎల్ అండ్ టి తప్పుకున్న విషయంపై జరిగిన చర్చా గోష్టిలో ముఖ్య వక్తగా పాల్గొన్న ప్రొఫెసర్ సి.రాంచంద్రయ్య మాట్లాడిన ప్రసంగించారు. ప్రయాణికుల ప్రయోజనాలకంటే రియల్ ఎస్టేట్ ప్రయోజనాలే ముఖ్యంగా కొనసాగిన మెట్రో రైల్ ప్రాజెక్టు ఒప్పందం విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండగా మారుతుందన్నారు. అనేక వాగ్దానాలు చేసిన ఎల్ అండ్ టి సంస్థ వాటిని నిలబెట్టుకోలేకపోయిందని, ప్రయాణీకులసంఖ్య భారీగా పెరుగుతుందని వేసిన అంచనా పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కామన్ టికెట్ తెస్తామని చెబుతూనే ఉన్నారు, అమలుపై చిత్తశుద్ధిని ఏ ప్రభుత్వం పాటించలేదని, మెట్రో రైల్ ప్రాజెక్టు పేరుతో బస్ రవాణా, ఎంఎంటీఎస్, ఫుట్ పాత్‌ల వ్యవస్థలను నిరక్ష్యం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 36 ఫ్లైఓవర్లు నిర్మించారు. కానీ ఒక్క ఫుట్ పాత్ కూడా నిర్మించలేదన్నారు. తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ ఫోరం కన్వీనర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ నష్టాల పేరుతో మెట్రో రైల్ నిర్వహణ నుండి ఎల్ అండ్ టి తప్పుకోవడం ఒప్పంద ఉల్లంఘనే అవుతుందని,



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సి.రాంచంద్రయ్య

ఎల్ అండ్ టి సంస్థ ఆర్థిక లక్ష్యాలు సాధించడంలో పూర్తిగా విఫలమైందని, నష్టాలకు పూర్తి బాధ్యత ఎల్ టినే వహించాలన్నారు. ఒప్పందానికి విరుద్ధంగా మెట్రో రైల్ ఛార్జీలు భారీగా పెంచిందని. సామాన్య ప్రయాణికులపై ఎల్ అండ్ టి భారం మోపిందని. ప్రయాణికుల సౌకర్యాలపై ఏ మాత్రం శ్రద్ధ వహించలేదన్నారు. రైల్ కోచ్ ల సంఖ్యను పెంచాలనే డిమాండ్ ను కనీసం పట్టించుకోలేదని, మెట్రో రైల్ రెండో దశ కు అనుమతి ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపిస్తుందని, కొర్రీలు వేయడం మానుకొని మెట్రో ప్రాజెక్టుకు కేంద్ర సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్చా గోష్టికి హెచ్.సి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి కే.వీరయ్య వక్తలను వేదిక మీదకి ఆహ్వానించగా, హెచ్.సి.ఎఫ్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సామాజిక వేత రాజీవ్ కుమార్ గారు, పర్యావరణవేత్త డాక్టర్ జయసూర్య గారు ప్రసంగించారు. ఈ చర్చా గోస్తికి హెచ్.సి.ఎఫ్ నగర నాయకులు పి. శ్రీనివాసరావు, మోహన్, సంగీత, కె.లలిత, హస్మిత, జె. నర్సింగరావు, కె. రమేష్, శంకర్ లు నాయకత్వం వహించారు. కోశాధికారి రాజమోళి వందన సమర్పణ చేశారు.

# లోకల్ సరకు.. బ్రాండెడ్ ముసుగు

* అక్షరాలు మార్చి... ధరతో ఏమార్చి!.. * ప్రధాన కంపెనీల పేర్లను తలపించేలా విద్యుత్ ఉపకరణాలు
* మార్కెట్‌లో విచ్చలవిడిగా స్థానిక తయారీ పరికరాల విక్రయం * కొద్దికాలానికే వైఫల్యం, విద్యుదాఘాతంతో ప్రమాదాలు

**హైదరాబాద్, అక్టోబరు 5,ప్రభాతవార్త** నకిలీ విద్యుత్ సామగ్రి అమ్మకాలు మార్కెట్ లో పెరిగిపోతున్నాయి. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం కాకుండా నాణ్యతలేని ముడిసరకుతో స్థానికంగా తయారు చేసిన వాటిని తక్కువ ధర లకు విక్రయిస్తున్నారు. ప్రముఖ బ్రాండెడ్ కంపె నీల పేర్లను కొద్దిగా మార్చేసి... అవీ బ్రాండెడేనంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు. వీటి కారణంగా ఒక్కోసారి షాక్‌తగిలి ప్రాణాలు కోల్పోతున్నారని విద్యుత్ శాఖ వర్గాలు తెలిపాయి. ఇళ్లల్లో, వాణిజ్య సముదాయాల్లో ఉపయోగించే తీగలు, స్విచ్‌బోర్డులు, బల్బులు, ఫ్యాన్లు, కుక్కర్లు, గ్రైండర్లు వంటి వాటికి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) ఆమోదం ఉంటేనే కొనాలి. కానీ, వ్యాపారుల మాయాజాలంలో చిక్కుకుని చవక వస్తువులనే కొంటూ ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఏది అసలు, ఏది నకిలీ, ఏది లోకల్... అనేది పోల్చుకోలేనంతగా ప్యాక్ చేసి ఉంటున్న డబ్బాలతో కొనేది బ్రాండెడ్ వస్తువులు గానే మరికొందరు అపోహ పడుతున్నారు.



**ఎలక్ట్రీషియన్ చెబుతాడు..వాళ్లు కొనేస్తారు...**

నగరంలో ప్రతి సంవత్సరం లక్షకుపైగా ఇళ్లకు కొత్త విద్యుత్ కనెక్షన్లను ఇస్తున్నారు. ఒక్కో ఇంటికి విద్యుత్ సామగ్రి ఏర్పాటుకు కనిష్ఠంగా రూ.50 వేలనుంచి గరిష్ఠంగా రూ.2.50 లక్షల వరకు అవుతుంది. ఎలక్ట్రీషియన్లు,యజమానుల మధ్య కమీషన్ల సంబంధాలు ఉండటంతో తీగలు, స్విచ్‌లు, బల్బులు, ఫ్యాన్లు, ఎగ్జాస్టర్లు తదితరాలను లోకల్, నాసిరకం వాటినే కొంటున్నారని విద్యుత్ ఇంజినీర్లు చెబుతున్నారు. ఒకవేళ తామే కొంటామంటూ ఎవరైనా ఇళ్ల యజమానులు చెబితే.. ఫలానా దుకాణంలో తక్కువ ధరకు దొరుకుతాయని సూచిస్తుండటంతో అక్కడికే వెళుతూ మోసపోతున్నారు. ఇక ఇటీవల అపార్ట్ మెంట్‌ల సంస్కృతి విపరీతంగా పెరగడంతో అంతా సిద్ధమైన ఫ్లాట్లను కొంటున్నారు. వాటిని నిర్మిస్తున్నవారు లాభాల కోసం పైకి కనిపించే స్విచ్‌లు, వాటి బోర్డులను నాణ్యమైనవి బిగిస్తూ లోపల తీగలు లోకల్‌వి వాడే ప్రమాదముందని ఇలాంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు.

**ధర తక్కువంటూ.. బురిడీ**

నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రముఖ కంపెనీ ఫ్యాన్‌ను రూ.1,700కి విక్రయిస్తామని దుకాణ యజమాని చెప్పారు. దాని కింద అదే పేరును తలపించేలా ఉన్న స్థానికంగా తయారైన దాన్ని రూ.1100కి ఇస్తామని తెలిపారు. ఇవి ఇక్కడే లభ్యమయ్యే పరికరాలతో తయారైనం దునే ధర సగం తగ్గుతుందని తెలిపారు.పైనున్న దానికి ఐఎస్‌ఐ మార్కు ఉండగా.. కింది దానికి ఐఎస్‌ఐ మార్కు లేకపోవడం గమనార్హం. అలాగే ప్రముఖ కంపెనీకి చెందిన 10 వాట్ల ఎల్‌ఈడీ బల్బ్‌ను రూ. 280 ఇస్తామని దుకాణ యజమాని తెలిపారు. పక్కనే దాన్ని పోలిన పేరుతో ఉన్న 30వాట్ల ఎల్‌ఈడీ బల్బ్‌ను రూ.80 ఇస్తామన్నారు. రెండూ ఒకేలా వెలుగునిచ్చినా... రెండోది ఎంత కాలం పనిచేస్తుందనే గ్యారంటీ ఇవ్వలేమన్నారు.

**అత్యంత కీలకం సీఈఏ నిబంధనలు..**

ఇళ్లు, కార్యాలయాలు, ఇతరచోట్ల విద్యుత్ సామగ్రిని బిగించడానికి తప్పనిసరి పాటించాల్సిన నియమాలను 2023 కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) జారీ చేసింది. భారత జాతీయ భవనాల కోడ్(ఎన్‌బీసీ-2016), భారత జాతీయ విద్యుత్ కోడ్ (ఎన్‌ఈసీ-2023) ప్రకారం వీటిని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. కానీ, ఇళ్లలో పనిచేసే ఎలక్ట్రీషియన్లకు అసలీ నియమాలే తెలి యదని విద్యుత్ ఇంజినీర్లు చెబుతున్నారు. విద్యుత్ దీపాలు వెలిగే పాయింట్ వరకు 1.5 చదరపు మిల్లీ మీటరు(చ.మి.మీ.), విద్యుత్ ప్లగ్‌లు పెట్టే పవర్ పాయింట్లవరకు 2.5. ఏసీ తదితర అధిక విద్యుత్ అవసరమయ్యే సామగ్రి పవర్ పాయింట్‌వరకు 4 చ.మి.మీ. విద్యుత్ తీగలను వినియోగించాలి. కానీ, చాలామంది ధరల విషయంలో రాజీపడుతున్నారు. ఈ కారణంగా తీగలకు సరఫరా అయ్యే కరెంటు లోడ్‌లో తేడా లొచ్చి గృహోపకరణాలు కాలిపోతాయి. ఒక్కోసారి మంటలు వచ్చి అగ్ని ప్రమాదాలు జరుగు తాయి. షాక్ తగిలి ప్రాణాలు కూడా పోతాయి. పైగా ఏళ్ల తరబడి వాటిని పనితీరును పట్టించుకోరు. విద్యుత్ సామగ్రి బిగింపు పనులను లైసెన్స్‌డ్ కాంట్రాక్టర్లు, ఐటీఐలో ఎలక్ట్రీషియన్ కోర్సు ఉత్తీర్ణులైన మెకానిక్‌లతోనే చేయించాలి. కానీ, ఇళ్లలో విద్యుత్ పనులు చేసే అత్యధిక శాతం మెకానిక్‌లకు అసలు ఎలాంటి అర్హతలు ఉండవు. ఎక్కడో, ఎవరో చేస్తున్న పనులను చూసి, నేర్చుకున్నవారే అధికంగా ఉంటారు.

## మండి బిర్యానీ తిని తొమ్మిది మందికి ఫుడ్ పాయిజన్

### కోరంటి హాస్పిటల్‌లో చికిత్సలు...

**మెహిదీపట్నం, అక్టోబరు 5, ప్రభాతవార్త :** టోలిచౌకిలోని అల్ వాడి హోటల్‌లో మండి బిర్యాని తిని 9 మందికీ తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన టోలిచౌకి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ రమేష్‌నాయక్ కథనం ప్రకారం... చాంద్రాయణ్‌గుట్టకు చెందిన కాలేద్ బిన్ అలీ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి టోలిచౌకి ప్యారా మెంట్ కాలనీలోని అల్ వాడి హోటల్‌లో మండి బిర్యానీ తిన్నారు. బిర్యానీ తిన్న వెంటనే 9 మందికి కడుపులో నొప్పి, వాంతులు, విరోచనాలు కావడంతో వెంటనే స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోగా తగ్గలేదు. దీంతో డాక్టర్లు కోరంటి ఆసుపత్రికి వెళ్లాలని సూచించడంతో వారు కోరంటి ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకున్నారు. కాగా ఆస్పత్రిలో ఆదివారం కూడా విరోచనాలు అవుతుండడంతో మధ్యాహ్నం టోలిచౌకి పిఎస్‌లో అలీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అయితే సంబంధిత అధికారులు పలు హోటళ్ల యజమానుల వద్ద భారీ మొత్తంలో మామూళ్లు తీసుకోవడంతోనే తనిఖీలు ఏమాత్రం చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి హోటళ్లపైన దాడులు చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రాజీనామా ప్రచారం అవాస్తవం

### దానం నాగేందర్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖండించారు. రాజీనామా ప్రచారం వాస్తవంకాదని స్పష్టంచేశారు. 'నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదు. నేనంటే గిట్టనివాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు' అని విజ్ఞప్తి చేశారు.



రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో భాగంగా నెక్లెస్ రోడ్డులో పింక్ విక్టరీ రన్‌లో పాల్గొన్న యువత

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తున్నాం

### మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ డివిజన్ హయత్ కౌంటీ కాలనీలో ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా స్థానిక మైనారిటీ ప్రజలకు మంచి నీటి సరఫరా ప్రారంభమైంది. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, స్థానికులు, మహిళలు కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సబితారెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో నాటి సిఎం కెసిఆర్ సహకారంతో నియోజకవర్గంలో తాగు నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందనీ తత్ఫలితంగా గానే నేడు దశల వారీగా నీటి సరఫరా సమస్యలు తీరుతున్నాయమని వివరించారు. ప్రజలు కోరుకుంటున్న విధంగానే వారి సమస్యలను తీరుస్తూ అభివృద్ధిని చేపడుతున్నామని సబితారెడ్డి వెల్లడించారు. అదే విధంగా హయత్ కౌంటీ సమీపంలోని షరీఫ్‌నగర్, డ్రీమ్ సిటీ కాలనీల్లో కూడా తాగు నీటి సమస్యలను తీర్చడానికి ఆమె జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మహమ్మద్ అకిల్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మహ్మద్ బాసిత్, అబ్దుల్ సత్తార్, జమాల్ హమీద్, అజీమ్ భాయ్, నసీరుద్దీన్, కాలనీవాసులు, మహిళలతో పాటు రామిడి రాంరెడ్డి, జెనిగె శ్రీనివాస్ యాదవ్, టేకుల భాస్కర్‌రెడ్డి, బొర్ర మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి


ఆర్‌డీఓగా నియమితులైన జగదీశ్‌ను సత్కరిస్తున్న పొన్నం ప్రభాకర్

## గ్రూప్1 ఉద్యోగాలు సాధించిన భెల్ ఉద్యోగులు

**శేరిలింగంపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త :** రాష్ట్రం నిర్వహించిన గ్రూప్1 పరీక్షల్లో బీహెచ్‌ఈఎల్‌కు చెందిన జగదీశ్ ఆర్‌డీఓగా, నిషాంత్‌కు డీఎస్పీగా అవకాశాలు దక్కాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన తెలంగాణ ఆర్‌డీఓ అధికారి జగదీశ్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు.అదేవిధంగా డీఎస్‌పిగా నియమితులైన నిషాంత్‌ను అధికారులు అభినందనలు తెలిపారు. వీరు ఇరువురు బీహెచ్‌ఈఎల్ మేనేజర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. తోటి ఉద్యోగులు ఉన్నతాధికారులు వీరిని అభినందించారు. అదే విధంగా భెల్ సంస్థలో ఉద్యోగం ఉన్నప్పటికి గ్రూప్1లో ఉద్యోగ స్థానం లభించటంపై చాలా అనందంగా ఉందంటూ జగదీశ్,నిషాంత్‌లు సంతోషం వ్యక్తం చేశారు.

## అనాధ శరణాలయం, వృద్ధాశ్రమం ప్రారంభం

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబరు 5, ప్రభాతవార్త :** సామాజిక సేవ చేయాలన్న సంకల్పంతో తలపెట్టిన సత్యం చారిటబుల్ ట్రస్ట్ తరపున అనాధ శరణాలయం వృద్ధాశ్రమాన్ని ఆదివారం నిర్వాహకులు సత్యం ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ ప్రారంభించారు. బీరంగూడాకి దగ్గరలో భవానిపురం అమీన్‌పూర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ మనిషికి మనిషికి తోడు, మనిషికి మనిషికి ధైర్యం, మనిషికి మనిషికి సహాయం చేసుకునే అలవాటు దీని ద్వారా మన సమాజానికి, తద్వారా ప్రపంచానికి చూపించాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తాను స్వచ్ఛందంగా చేపట్టిన ఈ సేవలో ప్రతి ఒక్కరు కూడా పాలుపంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్‌తో పాటు నిర్వాకులు అరవింద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు ఆహ్వానాల వెల్లువ


మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సత్కరిస్తున్న కాంగ్రెస్ నేతలు

**పేట్‌బషీరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ తన నివాసం వద్ద ఆదివారం నియోజకవర్గం పార్టీ నాయకులు, ప్రజలు కలిసి పలు ఆహ్వానాలు అందజేసి ముఖ్యతిధిగా హాజరువ్వాలని కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలంగౌడ్ వాళ్ళ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఉద్యోగి

**చిక్కడపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త:** ఆల్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు శరత్‌చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ విఠల్, సంయుక్త కార్యదర్శి పెద్ది పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు సమస్యలను, ఇతర అంశాలపై చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నారు. బ్యాంక్‌లో పదవి విరమణ పొందిన వారికి హెల్త్ ఇన్స్యూరెన్స్ విషయంలో తక్కువ ప్రీమియంతో ముందుకు వచ్చిన ఐసిఐసిఐ లంబార్డ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, ఈ బ్యాంక్ ద్వారా 50శాతం గ్రూప్ ఇన్స్యూరెన్స్ ద్వారా తమకు లబ్ది చేకూరే అవకాశం ఉంటుందని అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ వారే తక్కువ ప్రీమియంతో హెల్త్‌ఇన్స్యూరెన్స్ ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఎక్కువ ప్రీమియంతో ఇన్స్యూరెన్స్ అందించడం తమకు ఇబ్బందిగా మారిందని, ఇందుకుగాను అతి తక్కువ ప్రీమియంతో ఐసిసిఐ లంబార్డ్ సంస్థ తక్కువ ప్రీమియంతో హెల్త్ ఇన్స్యూరెన్స్ ఇవ్వడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందని, ఇదే విషయంపై అసోసియేషన్ ప్రతినిధులకు, సభ్యులకు తెలియజేయడం జరిగిందన్నారు. అదే విధంగా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించుకుంటూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఐసిఐసిఐ లంబార్డ్ నేషనల్ హెడ్ గిరిధర్, శ్రీకర హాస్పిటల్ మేనేజింగ్ పార్ట్‌నర్ జనార్దన్, డాక్టర్ కొమురవెల్లి తదితరులు పాల్గొన్నారు.

## కారిడార్ పూర్తి చేయాలని సిపిఎం కరపత్రాలు పంపిణీ

**ఉప్పల్, అక్టోబరు 5 ప్రభాతవార్త :** ఉప్పల్ నుంచి నారాపల్లి వరకు నిర్మించతలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ అక్టోబర్ 6న జరిగే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వ్యాపారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి జె.వెంకన్న మాట్లాడుతూ ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మించతలపెట్టిన కారిడార్ వెంటనే పూర్తి చేయాలని, కారిడార్ పనులు నిలిపివేయడం వల్ల వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కారిడార్ పనులు పూర్తి చేసే వరకు సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. సోమవారం ఉప్పల్ చౌరస్తాలో భారీ ఎత్తున నిరహారదీక్ష కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సిపిఎం కార్యదర్శి వెంకన్న, రాజు, మురళీ మోహన్, పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు జె.వెంకన్న తదితరులు


మురుగునీటి సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## మురుగునీటి సమస్యను పరిష్కరిస్తా

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, అక్టోబరు 5 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్ గ్రీన్‌పార్క్ కాలనీలో ఎస్.ఎన్.డి.పి నాలా మురుగునీరు క్యాచ్‌పిట్స్ ద్వారా గత పదిహేను రోజులుగా పొంగి పొర్లుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదివారంనకాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. సమస్య పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. నాలాలో పేరుకుపోయిన సిల్ట్‌ను వెంటనే తొలగించాలని, అవసరమైతే నాలా స్లాబ్ కట్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, చెరువు ముఖ ద్వారం వద్ద పేరుకు పోయిన సిల్టును తొలగించాలని అధికారులకు సూచించారు. జోనల్ కమీషనర్‌తో మాట్లాడి శివగంగ థియేటర్ వద్ద ఔట్‌లెట్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి, కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పగిడిమర్రి తిలక్‌రావు, మామిడి జగన్నాథ్‌రెడ్డి, మధుసాగర్, ప్రకాష్, ఇంద్రాజీ, అనిల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : నవారు మల్లారెడ్డి


నూతనంగా ఎన్నికైన అల్మాస్‌గూడ న్యూ మధురాపురి కాలనీ కార్యవర్గం

**సరూర్‌నగర్, అక్టోబరు 5 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ కాలనీల్లో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ నవారు మల్లారెడ్డి హామీనిచ్చారు. కార్పొరేషన్‌కు సంబంధించిన నాలుగవ డివిజన్ అల్మాస్‌గూడ న్యూ మధురాపురి కాలనీ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎన్నికైన నవీన్‌రెడ్డి, గౌరవాధ్యక్షునిగా ఎన్నికైన మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా ఎన్నికైన అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రేవంత్, కోశాధికారిగా ఎన్నికైన ప్రవీణ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన బల్వంత్‌ను ఆయన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డితో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు పాలకవర్గం లేనందున కాలనీల సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే తాము ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా కాలనీల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు తాడూరి వెంకటరమణ, కాలనీవాసులు మహేందర్‌రెడ్డి, శంకర్ నాయక్, నాగార్జున, ఎస్‌విఎస్ ప్రసాద్, బసవరాజు పాల్గొన్నారు.

## శేషాద్రినగర్ పార్కులో హైమాస్ట్ లైట్ల ప్రారంభం


హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబరు 5 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 4వ డివిజన్ అల్మాస్‌గూడ శేషాద్రి నగర్ కాలనీ పార్కు స్థలంలో తన స్వంత డబ్బులతో స్థానికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైట్లను ఆదివారం ఎఐసిసి తరుణ్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు, సమస్యల పరిష్కారానికి ముందుంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

**చిక్కడపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త:** ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(అవోపా) హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. దాదాపు ఐదులక్షల రూపాయల విలువల చేసే వస్తువులను అర్హులైన లబ్దిదారులకు అసోసియేషన్ అధ్యక్షుడు రేణుకంట్ల నమ: శివాయ, కార్యదర్శి ఎం.రవిగుప్త, కోశాధికరి మాకం బద్రీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నలభైఐదు మంది మహిళలకు కుట్టుమిషన్‌లు, పదిహేను మంది విద్యార్థులకు రెండఁు లక్షల రూపాయలను ఉన్నత చదువుల నిమిత్తం ఉపకార వేతనాలను అందించారు. దీంతో పాటు ఆరు అనాధ ఆశ్రమాలకు వంటసామాగ్రి కూడా అందించి తమ ఉదారతను చాటుకున్నారు.సేవా కార్యక్రమాలకు ప్రముఖ వ్యాపారవేత్త, సీల్‌వెల్ కార్పొరేషన్ ఎండి బండారు సుబ్బారావు, అమెరికా నివాసి రేణుకుంట్ల భాను వికాశ్, విశిష్ట జువెల్లర్స్ అధినేత పి.ఆనంద్ సహాయ సహకారాలతో అసోసియేషన్ అధ్యక్షుడు రేణుకంట్ల నమ:శివాయ జన్మదినోత్సవం సందర్భంగా వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీ అవోపా పూర్వ అధ్యక్షుడు పి చంద్రశేఖర్, వామ్ నాయకులు ఊరబాబు రావు, సుంకు ఆనంద్, అవోపా హైదరాబాద్ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నమఃశివాయలను అతిథులు ఘనంగా సన్మానించారు.


మహిళలకు కుట్టుమిషన్‌లను పంపిణీ చేసిన దృశ్యం

## చేర్యాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

**చేర్యాల,అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోరాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సెప్టెంబర్ 27,1925 విజయ దశమి రోజున ఏర్పాటై ప్రస్తుత దసరాతో వందేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని దుర్గాదేవి ఆలయం నుండి ఇంటర్ ప్రభుత్వ కళాశాల వరకు పథ సంచలనం రూట్ మార్చ్ నిర్వహించారు.



చౌటకూరులో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పథసంచాలన్ చేస్తున్న దృశ్యం

## చౌటకూరులో ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు

**చౌటకూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతజయంతి ఉత్సవాలను క్రమపద్ధతిలో ఘనంగా జరుపుకున్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు గ్రామంలోని పురవీధుల గుండా పథసంచాలన్ చేశారు. ఆర్ఎస్ఎస్ దేశానికి శ్రీరామ రక్ష అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఆర్ఎస్ఎస్ జాతీయ కమిటి పిలుపు మేరకు కవాతు న్విహిస్తున్నట్లు గోరక్ష జిల్లా ప్రముఖ్ పల్లె ప్రభుకుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం

**ధూళిమిట్ట,అక్టోబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని బెక్కల్ గ్రామ శివాలితండాకు చెందిన లకావత్ జ్యోతి రాజుల కుమార్తె లకావత్ కళ్యాణి ఇటీవల నిర్వహించిన నీట్‌లో ఎంబిబిఎస్ సీట్ సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన వారి తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ కళ్యాణిని చదివించారు. వైద్య విద్య ఖర్చుతో కూడుకుందని విషయం తెలు సుకున్న జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆదివారం వారి ఇంటికి వెళ్ళి తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధర్యంలో కళ్యాణిని అభినందించి మిత్రుల సహకారంతో తమ వంతుగా రూ.22వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కూకట్ల బాలరాజ్ యాదవ్, లకావత్ యాదగిరి, బాలయ్య, సాగర్‌గౌడ్, మహేష్‌గౌడ్, జక్కు నరేష్ యాదవ్, రమేష్ ముదిరాజ్, లింగాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆదివారం స్థానిక పద్మశాలి ఫంక్షన్‌హాల్‌లో ఎన్నికల పరిశీలకులు తలకొక్కుల రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7, 8 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 9వ తేదీన నామినేషన్ల పరిశీలన, 10వ తేదీన నామినేషన్ల ఉపసంహారణ ఉంటుందన్నారు. 11వ తేదీన ఉదయం 11 గంటలకు నామినేషన్ వేసిన అభ్యర్థులతో ఎలక్షన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అదేరోజు సాయంత్రం 6 గంటలకు తుది జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు డమ్మీ బ్యాలెట్ పేపర్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. 19వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించి 4 గంటలకు ఓట్ల లెక్కింపు, సాయంత్రం 5 గంటలకు గెలిచిన అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. 5.30 గంటలకు గెలిచిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు దేవులపల్లి రాజారాం, రాష్ట్ర కార్యదర్శి స్వర్గం రాజేశం, మాజీ



ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్న తలకొక్కుల రాజు

మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్, జిల్లా పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు గాడిపల్లి అనూప్, ఎన్నికల కమిటీ సభ్యులు తలకొక్కుల దేవదాస్, చంద్రం, పెంటయ్య, కృష్ణ, యువజన సంఘం అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్‌కుమార్, రాష్ట్ర నాయకులు రాజేశం, జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, తుమ్మ నర్సింలు, గాడిపల్లి విజయ్‌కుమార్, రమేష్, మధుసూదన్, దేవసాని వాసుదేవ్, కోట కిషోర్, మల్లేశం, దేవసాని పోశెట్టి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు

## ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం




విజయదశమి ఉత్సవంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

**వర్గల్, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం వర్గల్ మండలకేంద్రంలో పథసంచాలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ వక్త రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మెదక్ విభాగ్ హిందూ వాహిని ప్రముఖ్ ఎల్లగొని సత్యంజి, ముఖ్య అతిథి పురుషోత్తంలు మాట్లాడుతూ కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, పౌర నియమావళి, స్వదేశీ ప్రేమ అనే అంశాలపై వివరించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, కుటుంబ ప్రేమ, సమాజ ప్రేమ ఉంటేనే దేశ రక్షణలో భాగస్వాములు కావచ్చునని పేర్కొన్నారు. హిందూ సమాజం జాగృతం కావడానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. రాబోవు రోజులలో మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ఆలయంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి

## నాచగిరిలో భక్తుల సందడి



స్వామివారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

**వర్గల్, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** మండల పరిధి లోని నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. దసరా సెలవులు చివరి రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వార్త ప్రభావం — ఖాజాపూర్ గ్రామస్థులకు ఊరట...

### గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం

**సిర్గాపూర్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా మండలంలోని ఖాజాపూర్ గ్రామస్థులు తాగునీటి కొరకు పడుతున్న పాట్లను ప్రభాతవార్త ఈ నెల 3న ఖాజాపూర్‌లో తాగునీటి కష్టాలు, పంచాయితీ కార్యదర్శిపై ఆగ్రామం, ఈ నెల 4న తారీఖున ఖాజాపూర్‌లో తాగునీటి ఎద్దడి- ఖాళీ బిందెలతో మహిళల నిరసన శీర్షిక లతో ప్రచురించిన కథనాలకు జిల్లా అధికారు స్పందించారు. గ్రామం లోని బోర్లకు మోటార్లు బిగించి నీటి సరఫరాకు చర్యలు తీసుకు న్నారు. మరో రెండు రోజుల్లో మిషన్ భగీరథ నీరు గ్రామానికి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఈఈ షేఖ్ పాషా, డిఈఈ పహాని వర్మ, ఏఈ జైపాల్‌లు గ్రామస్థులకు భరోసా కల్పించారు.

## విద్యార్థులను సన్మానించిన బిసి సంక్షేమ సంఘం



నీట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానిస్తున్న జిల్లా బిసి సంక్షేమ సంఘం బాధ్యులు

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** నీట్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటి ఎంబిబిఎస్‌లో విద్యను అందుకునేందుకు అర్హత సాధించిన విద్యార్థులను (జంగం ధీరజ్ స్వామి, మఠం బిల్వ శ్రేష్ట, పట్లోళ్ల సుదీప, చల్మెడ మహాదేవ్, పడిశెట్టి శ్రావ్య, మడపతి కాతాయయిని, నాయికోటి కీర్తన)లను సంగారెడ్డి జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని వైయస్సార్ భవన్‌లో సంగారెడ్డి జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవనిర్వాహక అధ్యక్షులు ప్రభుగౌడ్, డాక్టర్ మల్లికార్జున, సంఘం ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ, జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి, ముఖ్య సలహాదారులు చంద్రయ్యస్వామి, కార్యదర్శి సుధాకర్‌గౌడ్, అధికార ప్రతినిధి మంగ గౌడ్, కార్య విభాగ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు జావీద్, సంగమేశ్వర్, శివ, ప్రభు, ఎన్ శివ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పార్టీ కోసం పనిచేసిన వారికే టికెట్లు



మొగుడంపల్లి మండల కాంగ్రెస్ కార్యకర్తలతో మాజీ మంత్రి, సెట్విన్ చైర్మన్

### -మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేసిన కార్యకర్తలకే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు కేటాయిస్తామని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఆదివారం మొగుడంపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ కార్యకర్తల సమావేశాన్నిఆజాన ఫంక్షన్ హాల్‌లో మాజీ మంత్రి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్న నాయకులు, కార్యకర్తలు తమ పేర్లను మండల కమిటి అధ్యక్షులకు పంపాలన్నారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లను జిల్లా కమిటి పరిశీలించాక టికెట్లు కేటాయిస్తారని, అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జండా ఎగిరేలా కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలని మండల పార్టీ బాధ్యులకు మాజీ మంత్రి సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, మాజీ ఎండస్ట్రీయల్ చైర్మన్ మహ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్ మోబిన్, డిసిసిబి డైరెక్టర్ కిషన్‌రావు పవర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్ ఉజ్వల్‌రెడ్డి, మండల అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్ అహ్మద్, మాజీ ఎంపిటిసి సభ్యులు అశోక్, నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వైశ్యులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లను పంపిణీచేస్తున్న కిరాణ వర్తక సంఘం సభ్యులు

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని నిరుపేద వైశ్యులకు ఆదివారం గజ్వేల్ కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, దూబకుంట మైత్రాములు, మర్యాల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా నిరుపేద వైశ్యులకు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులో లేదని అన్నారు. వాసవి మాత అనుగ్రహం అందరి పై ఉండాలని, రాబోయే కాలంలో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు కిరాణ వర్తక సంఘం తరపున చేయాలని మా కమిటీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపర్తి వైకుంఠం, గుడాల మెట్టయ్య, దూబకుంట ప్రభాకర్, దార రామచంద్రం, మర్యాల లింగం, బెజుగామ రాము, నేతి రాజు, భైరవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం



న్యాయవాది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు


### -లయన్ సంజయ్‌గుప్తా

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 5 (ప్రభాతవార్త):** సమాజ సేవే లయన్స్ క్లబ్ లక్ష్యమని, మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్‌గుప్తా అన్నారు. గజ్వేల్‌లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం క్లబ్ అధ్యక్షుడు, తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన పలువురిని సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం సంజయ్‌గుప్తా మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, సేవ చేయాలి అనుకునేవారు లయన్స్ క్లబ్‌లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు ఉప్పల మెట్టయ్య, సభ్యులు నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్, రామ్‌ఫణిదర్‌రావు, మల్లేశంగౌడ్, నేతి శ్రీనివాస్, పరమేశ్వరచారి, గుడాల రాధాకృష్ణ, డాక్టర్ కుమారస్వామి, మధుసూదన్, న్యాయవాది శ్రీనివాస్, రాజారాం, సంతోష్, తాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులకు టీ బేస్ ఆధ్వర్యంలో సన్మానం

**జహీరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** నీట్ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించి ఎంబిబిఎస్‌లో విద్యను అందుకునేందుకు అర్హత సాధించిన విద్యార్థులను (వైష్ణవి-మధులై తండా), (పింకీ రాథోడ్-నందు నాయక్ తండా), (సావిత్రి-విట్టు నాయక్ తండా), (బలరామ్-మందగుబ్బడి తండా), (దీపక్-కుంచారం పల్లి తండా) టీ బేస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టి బేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసీరామ్ రాథోడ్, డాక్టర్ సునీల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌహాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బానోత్, హీరాలాల్ చౌహాన్, దేవిసింగ్ రాథోడ్, డివిజన్ అధ్యక్షులు తుకారామ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి హన్మంత్ పవార్, గౌరవ అధ్యక్షులు మీరు రాథోడ్, నాయకులు రూప్ సింగ్, శంకర్, ధన్‌రాజ్, లాల్‌సింగ్, శంకర్, నర్సింగ్ పవార్,, శెట్టి, చందర్, పాండు పవార్, రవి, గోవింద్, గణేష్, సంతోష్, మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయం



తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తుల దృశ్యం

**కౌడిపల్లి, ఆగష్టు 10, ప్రభాతవార్త:** జిల్లాలలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారంనాడు భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండియే భక్తుల తాకిడి పెరుగుతూపోయింది. తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఇంచార్జి ఈవో రంగరావు ఆధ్వర్యంలో ఆలయ పూజారి శివప్ప వేదమంత్రాల నడుమ అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శనాలను కల్పించారు. ఆకాల వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు సైతం లెక్కచేయకుండా శివసత్తుల శిగాలు, డప్పు చప్పుడుల దరువుల నడుమ అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన తర్వాత అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను పెట్టి, తీర్థప్రసాదాలను స్వీకరించి, అమ్మ ఆశీర్వాచనం పొందారు. కొంత మంది భక్తులు తమ కోరికలు తీర్చిన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఓడి బియ్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంవద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

వర్షం వచ్చే సమయంలో ఆలయం వద్ద నాల్గు షెడ్లు మాత్రమే ఉన్నాయి. ఆవి కూడా పెద్దగా ఉండి వర్షం నీరు, గాలి వచ్చేవిధంగా ఉండటంతో భక్తులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు తోచినంత విరాళాలు ఇస్తే భక్తులకు కాటేజ్‌లు నిర్మిం చబడుతాయని ఇంచార్జి ఈవో రంగారావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియక్ ఆసిస్టెంట్ వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు సాయాగౌడు, శంకర్, శేఖర్, చల్లమల్లేశం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మైకోడ్‌లో హోమ పూజల్లో పాల్గొన్న గ్రామ భక్తులు

## గ్రామ సుభిక్షానికి మైకోడ్‌లో హోమాలు

**మనూర్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** గ్రామం సుభిక్షాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండల పరిధిలోని మైకోడ్‌లో వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో గ్రామస్థులు హోమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ప్రతి మాసంలో వచ్చే మొదటి ఆదివారం గ్రామానికి చెందిన దంపతులచే వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో హోమాలు నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా అక్టోబరు మాసంలో 5వ తారీఖున వచ్చిన ఆదివారం గ్రామానికి చెందిన బసవరాజు దంపతులచే అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందచేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి బాధ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి



గడీల రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

**మనూర్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దుదగొండ గ్రామానికి చెందిన గడీల రాంరెడ్డి తనయుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందినట్లు తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం దుదగొండ గ్రామానికి చేరుకుని రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రశేఖర్‌రెడ్డి వెంట నాయకులు మాజీ సర్పంచ్ శేరి రాజు, నాయకులు చందు పాటిల్, విఠల్‌రెడ్డి, రాజు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మంజీరాలో గల్లంతైన మృతదేహం లభ్యం -బ్రాస్‌లేట్ ఆధారంగా వ్యక్తి గుర్తింపు

**చౌటకూరు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మద్యం మత్తులో మంజీర నదిలో దూకి గల్లంతైన వ్యక్తి మృతదేహాన్ని నెల రోజుల తర్వాత లభ్యమయింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని శివంపేట గ్రామానికి చెందిన బడంపేట మల్లాగౌడ్ (45) ఆగస్టు 29వ తారీఖున గ్రామ సమీపంలోని మంజీర నదిలో దూకి గల్లంతయిన విషయం పాఠకులకు విధితమే. గల్లంతైన మల్లాగౌడ్ ఆచూకి కోసం పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలు, ఎయిర్ బోట్లు, డ్రోన్ కెమెరాలతో అప్పట్లో రెండు మూడు రోజులు గాలించినా ప్రయోజనం లేకుండా పోయింది. నదిలో దూకి ఆచూకి కానరాకపోవడంతో మృతి చెంది ఉంటాడని మల్లాగౌడ్ కుటుంబ సభ్యులు కర్మకాండ సైతం పూర్తి చేశారు. 35 రోజుల తర్వాత సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో సంగారెడ్డి మండలం గౌడిచర్ల గ్రామ శివారులో నీట మునిగి గల్లంతయిన మల్లాగౌడ్ మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహం చేతికి ఉన్న బ్రాస్‌లేట్ ఆధారంగా శవం మల్లారెడ్డిదిగా గుర్తించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ విశ్వజన్ మంజీర నది తీర ప్రాంతానికి చేరుకుని సంఘటన స్థలంలోనే పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



మంజీరా నదిలో గల్లంతై మృతి చెందిన మల్లాగౌడ్ (ఫైల్ ఫోటో)

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి నేతలు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండల బిజెపి నేతలు శనివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నేతృత్వంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని రాజోల, మరియంపూర్, గణేష్‌పూర్ తదితర గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు మాజీ ఎంపిపి అధ్యక్షులు పాండురంగరావు పాటిల్, మరియంపూర్ మాజీ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, గణేష్‌పూర్‌కు చెందిన వ్యాపార వేత్త మల్లప్ప, వీరశెట్టి, రాజు, జెరప్పలు తమ అనుచరులతో బిఆర్ఎస్‌లో చేరగా మాజీ మంత్రి పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బిరేఆర్ అప్పారావు పాటిల్, రాజేందర్‌రెడ్డి, దేవదాస్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో విషాదం

### డెంగ్యూ జ్వరంతో విద్యార్థి మృతి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** డెంగ్యూ జ్వరంతో ఒ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధి ఎస్ కొండాపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. చిన్నశంకరంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన శ్యామ్, పుష్పలతల కుమారుడు ప్రభాస్(20), భాగ్యనగరంలోని కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్నాడు. పది రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో ఇంటికి వచ్చి మెదక్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా అక్కడ డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ అయింది. మెరుగైన వైద్యం కోసం భాగ్యగనగరంలోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కటుంబసభ్యులు తెలిపారు. ప్రభాస్ మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. కాగా ఈ విషయమై మండల వైద్యాధికారి సాయి సింధూను సంప్రదించగా ఈ విషయంపై వైద్య నివేదిక అందలేదని, నివేదిక అందిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే గ్రామంలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి, గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.



డెంగ్యూ వ్యాధితో మృతి చెందిన ప్రభాస్

## నల్లవాగు ప్రాజెక్టుకు వరద ప్రవాహం

**సిర్గాపూర్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** నల్లవాగు ప్రాజెక్టుకు స్వల్పంగా వరద ప్రభావం కొనసాగుతోంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి 212 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి చేరిందని ఏఈ శ్రీవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. అలుగు ద్వార 102 క్యూసెక్కులు, పంట కాలువల ద్వార 110 క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయన్నారు. ప్రాజెక్టు ఫుల్ రిజార్వయర్ లెవల్ 1493 ఫీట్లకు 1493.08 ఫీట్ల వద్ద నీటి మట్టం ఉందని ఏఈ వివరించారు.

## మండలంలో దంచి కొట్టిన వాన

**సిర్గాపూర్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గౌడ్గామ, వంగ్దల్ వాసర్, నాగన్‌పల్లి, పోట్‌పల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ఉదయం ఉరుములు, మెరుపులతో వర్షం దంచి కొట్టింది. ఉదయం కురిసిన వర్షంతో సాగవుతున్న పంటలు నీటిపాలైనట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.